క్లుప్తంగా

ఏఎస్సై సాయిబాబాకు పదవీ విరమణ సత్కారం



ఏఎస్సై సాయిబాబాను సత్కరిస్తున్న ఎస్సై నాళం శ్రీనివాసరావు సిబ్బంది

పాలకోడేరు: మారుతున్న కాలంలో పోలీస్ వృత్తి చేస్తూ పదవీ విరమణ చేయడం చాలా గొప్ప విషయమని పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పదవీ విరమణ చేసిన ఏఎస్సై జల్లూరి సాయిబాబాకు అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వృత్తి చాలా సున్నితమైందని, వృత్తిరీత్యా అన్ని వర్గాలతోను స్నేహభావంతో వ్యవహరించాలన్నారు. ఒక వైపు అధికారులను మెప్పిస్తూ, ఇంకో వైపు న్యాయం కోసం వచ్చిన వారితో లౌక్యంగా వ్యవహరించాల్సి వుంటుందన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, అజరయ్య, జి.రామకృష్ణ, బీవీఎస్ ప్రసాద్, ఇ.వెంకటేశ్వర్లు, జి.రాజేష్ పాల్గొన్నారు.

దూర ప్రాంతం వెళ్లి పింఛన్ అందజేత



తాడేపల్లిగూడెంలో వికలాంగుడికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఆకుల నాగశ్రీ

పాలకోడేరు: మండలంలోని మోగల్లు సచివాలయ వలంటీర్ ఆకుల నాగశ్రీ గురువారం తాడేపల్లిగూడెంలో వెళ్లి వికలాంగ పింఛన్ అందజేసింది. వివరాల ప్రకారం మోగల్లు గ్రామానికి చెందిన వికలాంగుడు సాంబ్రాణి సూర్యానారాయణ ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి తాడేపల్లిగూడెంలోని బంధువుల ఇంటి వద్ద ఉంటూ కోలుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో వలంటీర్ ఆకుల నాగశ్రీ సొంత ఖర్చులతో తాడేపల్లిగూడెం వెళ్లి సూర్యనారాయణకు పింఛన్ అందజేసింది. నాగశ్రీని పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజు, సచివాలయ ఉద్యోగులు మహాలక్ష్మి, వినోల, ప్రసన్న తదితరులు అభినందించారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన



దుర్గాపురం మున్సిపల్ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో దుర్గాపురం బీవీ రాజు మున్సిపల్ హైస్కూల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం జీవన ప్రమాణాలపై అవగాహన కల్పించారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం వేగేశ్న విశ్వనాథరాజు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీకాంతం, సూపర్‌వైజర్ పి.సరోజినీ పాల్గొన్నారు.


భీమవరం యూత్‌క్లబ్‌లో ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ శశికాంత్

భీమవరం: పట్టణంలోని యూత్‌కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మోకాళ్ల నొప్పులకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్టార్ హాస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన క్లబ్ కార్యదర్శి కేవీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ పేదలకు స్టార్ హాస్పటల్ ఉచితంగా సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ రోగులను పరీక్షించారు. అలాగే ఉచితంగా సుగర్, బీపీ, న్యూరోపతి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజర్ పద్మాకర్, ఎగ్జిక్యూటివ్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ చైర్మన్ మురళికి పితృవియోగం



కేశిరెడ్డి సూర్యారావు

ఆకివీడు: వైఎస్సార్‌సీపీ నాయకుడు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ తండ్రి కేశిరెడ్డి సూర్యారావు(88) గురువారం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులున్నారు. నాలుగు రోజుల క్రితం జారిపడిపోవడంతో ఎముక విరిగింది. దీంతో ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. సూర్యారావు మృతిపై డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, అంబటి రమేష్, మోరా జ్యోతిరెడ్డి, గాలి సామ్రాజ్యం తదితరులు సంతాపం తెలిపారు.

అభివృద్ధికి కేరాఫ్ భీమవరం

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరం(ప్రకాశం చౌక్): 28వ వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరం అర్బన్: రాయలంలో శెట్టిబలిజ కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): అభివృద్ధికి కేరాఫ్‌గా భీమవరం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని, ఈ నాలుగున్నరేళ్లల్లో రూ.100 కోట్లకు పైబడి నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు చేశామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రూ.67. 50 లక్షలతో 26వ వార్డు, 28వ వార్డుల్లో నూతనంగా నిర్మించి సీసీ రోడ్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి గత పాలకులు పట్టించు కోలేదన్నారు. మెయిన్ రోడ్లకు లింకుగా ఉన్న ఈ రోడ్డును అభివృద్ధి చేశామన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కోటిపల్లి బాబు, తోట భోగయ్య,తిరుమాని ఏడుకొండలు, కామన నాగేశ్వరరావు,కోడే యుగంధర్, ముల్లి నరసింహమూర్తి, గంటా సుందర్‌కుమార్, పెన్మాడ శ్రీను, గన్నిశెట్టి సీతారాములు, కట్టా మధు, సుంకరబాబురావు, సుంకర శ్రీనివాస్, తాళ్ళూరి చంటి, కరుకు కొండమ్మ, గ్రంధి నీలిమ, కరుకుపోతురాజు, కొమ్ము ఆదినారాయణ, దాసరి సత్యనారాయణ, వాసంశెట్టి వెంకటేష్, జట్ల రాంబాబు, తిరుమాల విజయరామ్, బూరబత్తుల రామమూర్తి, కోళ్ల బాలకృష్ణ, నామన మహేష్, కొశిరెడ్డి బాలజీ, తదితరులు పాల్గొన్నారు.

అందరూ నావాళ్లే

భీమవరం అర్బన్: శెట్టి బలిజల్లో శెట్టిబలిజను, అగ్నికుల క్షత్రియుల్లో అగ్ని కుల క్షత్రియుడిని, క్రిస్టియన్‌లో క్రిస్టియన్‌ని, హిందువుల్లో హిందువుని అందరూ నావాళ్లే ఆయా కులాల్లో ఒకడినై నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదం కావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన శెట్టి బలిజ కమ్యూనిటీ హాలును గురవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి మంజూరైన రూ. 10 కోట్లు మంజూరై వెనుకకు వెళ్లిపోతుంటే తాను కుటుంబ సభ్యులను సంప్రదించి 4 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇచ్చామని నాబార్డు నుంచి రూ. 26 కోట్లు మంజూరయ్యాయని టెండర్ దశలో ఉందన్నారు. అలాగే గ్రామాలలో రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, సచివాలయాలు నిర్మించడమే కాకుండా వలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి ముంగటకే అందిస్తున్నామన్నారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణాలు నియోజకవర్గంలో ప్రతి రోజు ప్రారంభిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు తనకు అండగా ఉండాలని కోరారు. అనంతరం స్థలదాత, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, రాష్ట్ర క్రిస్టియన్, మైనారిటీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తోట భోగయ్య, చెల్లబోయిన బుజ్జి, పంచదార శ్రీను, కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కామన నాగేశ్వరరావు, నామన మహేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ద్వారా గ్రామీణ సమస్యల అధ్యయనం



పెదఅమీరంలో సర్పంచ్ సోమేశ్వరాన్ని సత్కరిస్తున్న ఎస్ఆర్‌కేఆర్ కళాశాల సిబ్బంది

కాళ్ల: జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ద్వారా విద్యార్థులు పల్లెల్లో పర్యటించి గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకుని వారి ప్రగతికి ఏవిధంగా తోడ్పడాలో సూచనలు, సలహాలు అందించాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కాళ్ల మండలం పెదఅమీరం గ్రామంలో జాతీయ సేవా శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పర్యావరణం, పరిశుభ్రత వంటి సమస్యలపై ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులు వారిని చైతన్యం చేయాలని కోరారు. ఆరు రోజులు పాటు జరిగే ఈ క్యాంపులో ప్రధానంగా చెట్లు నాటడం, పర్యావరణం, వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సునీల్ రాజు, కళాశాల కోఆర్డినేటర్స్ జి.మెహర్ గణేష్, కేఎన్వీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలంతా సీఎం జగన్ వెంటే

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఉండి: పెద అమిరంలో గ్రామంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు



పాలకోడేరు: గరగపర్రు హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

కాళ్ల: రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉన్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మండలంలోని పెద అమిరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం రెండో సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల వారిగా అందుతున్న సంక్షేమాన్ని వారికి వివరించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ పెదఅమిరం గ్రామంలో ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు నిర్మించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో రూ.40 లక్షలతో చర్చి రోడ్‌తో పాటు పలు రహదారుల అభివృద్ధి చేయనట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ సభ్యుడు డొక్కు సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గణేశ్న రాంబాబు, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, జవ్వాది సత్యనారాయణ, బిరుదు గద్ద రమేష్, సరాబు ముఖేష్, పెనుమత్స రంగరాజు, బొత్స అచ్చారావు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

పాలకోడేరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. గురువారం గరగపర్రు హైస్కూల్లో పీవీఎల్ విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాడు-నేడు పథకంలో పాఠశాలలను సుందరంగా ఆధునికీకరించామన్నారు. అలాగే జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, విద్యాకానుక, ఇంగ్లిష్ మీడియంలో బోధన, డిజిటల్ ఎడ్యుకేషన్ ఇలా అనేక రకాల సౌకర్యాలు జగనన్న కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థలుఉ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, సర్పంచ్ ముదునూరి రామకృష్ణంరాజు, ఉప సర్పంచ్ తోకల సునీత సాల్మన్ రాజు, ఎంపీటీసీ సభ్యుడు షేక్ పాపా సాహెబ్ (శంకరం), వత్సవాయి రామరాజు, బలరామరాజు, సూర్యనారాయణ రాజు, పాలా రాధాకృష్ణ, గరగపర్రు అబ్బులు, కోడూరి నాగేశ్వరరావు,వెంకన్న, గొట్టుముక్కల గోపాలకృష్ణమరాజు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగనన్న సాకారం చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. గురువారం గరగపర్రు గ్రామం లో సుమారు రు.27 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు



వాహన డ్రైవర్లుకు కంటి పరీక్షలు చేయిస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వరరావు

భీమవరం(ప్రకాశం చౌక్): వాహన డ్రైవర్లు కంటి చూపును పరిరక్షించుకోవాలని జిల్లా రవాణా అధికారి శ్రీ టి ఉమామహేశ్వరరావు కోరారు. 35 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా సూర్య మిత్ర ఎక్సిమ్ ప్రైవేట్ లిమిటెడ్, మ్యాక్సీ విజన్ కంటి హాస్పిటల్, సహకారంతో వాహన డ్రైవర్లుకు గురువారం జిల్లా రవాణా అధికారి వారి కార్యాలయంలో ఉచిత కంటి వైద్య క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును జిల్లా రవాణా శాఖ అధికారి టి ఉమామహేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ వాహనదారులు కంటి చూపులోపాలు లేకుండా జాగ్రత్తాలు తీసుకొవాలన్నారు. కంటి సమస్య ఉంటే ఆదిలో వైద్యం చేయించుకొవాలన్నారు. ఈ క్యాంపులో 159 మంది వాహన డ్రైవర్లుకు ఉచితంగ కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 86 మందికి కళ్లజోళ్లు అవసరమని పరీక్షల్లో గుర్తించారు. డాక్టర్ హను మలక్ష్మీ వాహన డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ మెళకువలు వివరించారు. కార్యక్రమంలో ఎంవీఐలు సీహెచ్ వెంకటరమణ, కేఎస్ఎన్ ప్రసాద్, ఎం.రవి కుమార్, ఎల్ఎస్ లక్ష్మీ పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



జగనన్న లేఅవుట్‌లో ఇళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాథుర్

వీరవాసరం: జగనన్న లే అవుట్ లలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాథుర్ తెలిపారు. వీరవాసరం మండలంలోని పలు గ్రామాల్లో జగనన్న లేఅవుట్లను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పనపై కృషి చేస్తున్నట్లు వివరించారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఇళ్ల స్థలాలను, ఇళ్ల పట్టాలను ప్రభుత్వం అందజేశామని, ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎం.సుందర్రాజు, రాయకుదురు సర్పంచ్ గెడ్డం భారతి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులను ఆదేశిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): పోలింగ్ స్టేషన్లలో నూరు శాతం మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు పక్కాగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం భీమవరం మండలం చినమిరం, రాయలం, పురపాలక సంఘం పరిధిలో 19, 25, 32 వార్డుల్లో పోలింగ్ స్టేషన్లను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు ఏర్పాటుకు పక్కాగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్ లోపలికి వెలుపలకు రాకపోకలకు వీలుగా రెండు వేర్వేరు ద్వారాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్ ఏర్పాటు, స్పష్టంగా నేమ్ బోర్డులు పెట్టాలన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ సులువుగా రాక, పోకలకు ర్యాంపులు ఏర్పాటు ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ వైరింగ్, స్విచ్ బోర్డ్స్, లైటింగ్, ఫ్యానులు ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. లో వోల్టేజీ సమస్య ఉంటే ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల పోలింగ్ స్టేషన్ల వసతులు ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి, పట్టణ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ సెంటర్లను, తదితర వాటిని మున్సిపల్ కమిషనర్ నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. చినమిరం, రాయలం పోలింగ్ స్టేషన్లులలో టాయిలెట్స్, ర్యాంపులు నిర్మాణ పనులను పరిశీలించి, పనులు పూర్తిచేసి ఫోటోలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి జీవీకే మల్లికార్జునరావు, జిల్లా ఆర్అండ్‌బీ అధికారి బి.లోకేశ్వరరావు, తహసీల్దారు వై.రవికుమార్, పురపాలక సంఘం కమిషనర్ ఎం.శ్యామల, మున్సిపల్ ఇంజనీరు పి.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

25న మహా బౌద్ధ సమ్మేళనం

భీమవరం: 11వ మహాబౌద్ధ సమ్మేళనం మహాసభలు ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బీఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 25న విశాఖపట్టణంలో నిర్వహిస్తున్నట్లు బీఎస్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి శ్రీనివాస్ చెప్పారు. గురువారం భీమవరం అంబేడ్కర్ భవన్‌లో వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగే సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు టి.సంపత్‌రావు, ఉపాధ్యక్షురాలు షర్మిల, కోశాధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పెదఅమిరంలో గడపగడపకు మన ప్రభుత్వం

కాళ్ల: మండలంలోని పెదఅమీరం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు గురువారం విలేకరులకు తెలిపారు. రెండో సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సాంబశివరావుకు కలెక్టర్ అభినందనలు



ఉండ్రమట్ల సాంబశివరావును ప్రశంసిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

ఆకివీడు: ధ్యానంపై విద్యార్థుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న ధ్యానరత్న ఉండ్రమట్ల సాంబశివరావును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అభినందించారు. గురువారం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సాంబశివరావుతో మాట్లాడుతూ ధ్యానంపై ఎంతో మందికి ఆరోగ్యం కల్పించి, మెరుగుపరచినందుకు ధన్యవాదాలు చెప్పినట్లు సాంబశివరావు విలేకర్లకు తెలిపారు. పలు జిల్లాల్లో విద్యార్థులకు, ప్రజలకు ధ్యానం పట్ల అవగాహన కల్పించడంతో ప్రతి రోజూ ధ్యానం చేస్తున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

వీరవాసరం: మండలంలోని రాయకుదురు హైస్కూలులో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గురువారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి బి.శ్రీరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెచ్ఎం కానుకొలను శ్రీనివాసరావు విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అలాగే వీరవల్లి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో విద్యార్థులందరికి స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.రాజేష్, ఉపాధ్యాయులు కాయల వీరాస్వామి, యు.వి.సుబ్బరాజు, అంగరవేణు, కేవీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పాలకోడేరు: విద్యతోనే ఏదైనా సాధించవచ్చని సర్పంచ్ కదలి నాగేశ్వరి అన్నారు. గురువారం వేండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు లెర్నింగ్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బుడితినాగరాజు, హెచ్ఎం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు పాలా జ్యోతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ భూపతి రాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మేము సైతం విజయానికి 'సిద్ధం'



ఆకివీడు నాయకులతో సమీక్షిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: మేము సైతం విజయానికి సిద్ధం అంటూ ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని డీసీసీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. స్థానిక త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ నివాసంలో గురువారం నాయకులతో ఏలూరు సిద్ధం సభపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్షాల అధికార దాహంతో కుట్రలు పన్ని వైఎస్సార్ సీపీపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తే జగన్ అందిస్తున్న పథకాలు ఒక్కటి కూడా ప్రజలకు దక్కవన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అమలుజేసిన పథకాల్ని చంద్రబాబు ఏ విధంగా తుంగలో తొక్కారో? అందరికీ తెలిసిందేనన్నారు. ఈ నెల 3న ఏలూరులో జరిగే సిద్ధం సదస్సుకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. సిద్ధం సదస్సుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలకు వాహన సదుపాయం కల్పించేందుకు నియోజకవర్గంలో 100 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మండలం నుంచి 25 బస్సుల్లో జనం, వందలాది కారుల్లో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లనున్నారని నర్సింహరాజు చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల యువజన కమిటీ అధ్యక్షులు చిక్కాల రామాంజనేయులు(చిన్నా), వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబటి రమేష్, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, జేసీఏ పట్టణ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కేశిరెడ్డి దిలీప్, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు యర్రా కేశవ, సందా కేశవ, ఊడిగ శ్రీనివాస్, కేశిరెడ్డి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం మహాసభను విజయవంతం చేయాలి

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏలూరులో నిర్వహిస్తున్న సిద్ధం మహాసభను విజయవంతం చేయాలని జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్ గురువారం తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లకు అంతా బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు .వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వీరవాసరం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సిద్ధం సభకు సమాయత్తం కోసం ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, గెడ్డం భారతి ,గెడ్డం భాస్కరరావు, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, నూకల కనకారావు, చికిలే మంగతాయారు పాల్గొన్నారు.